క్లుప్తంగా

పది గంటల పని విధానాన్ని వ్యతిరేకించాలి

నల్లగొండ టౌన్: రాష్ట్ర మంత్రివర్గం రోజుకు 10 గంటల పని విధానానికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర కార్మిక శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేయడాన్ని వ్యతిరేకించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉద్యోగ వర్గాలు ఆందోళనలకు సిద్ధం కావాలని కోరారు.

పదవీ విరమణ సభ

నల్లగొండ టౌన్: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కోశాధికారి వాడపల్లి సాయిబాబా ఉద్యోగ పదవీ విరమణ సన్మాన సభ నల్లగొండలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, రాపోలు పరమేశ్, నేలపట్ల సత్యనారాయణ, కాసోజు విశ్వనాథం, నల్ల సోమమల్లన్న పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

చండూరు: కాంతి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గురిజ మహేష్ మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద విద్యార్థులకు ఆదివారం నోట్‌బుక్స్, పాఠశాల ఉపకరణ సామగ్రి, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, హరిదాస్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నల్లగొండ టౌన్: ఇండియన్ వైష్ ఫెడరేషన్ (ఐవీఎఫ్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వివిధ రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాల భద్రాద్రి రాములు, డాక్టర్లు హరికృష్ణ, దిలీప్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్క వెంకయ్య, గోవిందు బాలరాజు, కోమీరి శెట్టి రమ, వందనపు జ్యోతి, పారపల్లి శ్రీనివాస్, కోటగిరి దైవాదీనం, బండారు వెంకటేశ్వర్లు, బండారు జ్యోతి, తాళ్లపల్లి రాము, గుండా రమేష్, తాటి చెట్టు గోవర్ధన్, పరమేష్ పాల్గొన్నారు.

మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఆదివారం నల్లగొండలోని ప్రమీల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్‌కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బోయ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై కేసు నమోదు

గట్టుప్పల్: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన బాలుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గట్టుప్పల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఇంట్లో ఉండగా.. మర్రిగూడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలుడు తన స్నేహితుడితో కలిసి ఈ నెల 3న బాలిక ఇంట్లోకి ప్రవేశించి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక కేకలు వేయడంతో బాలుడు పరారవుతుండగా.. గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇరు కుటుంబాల సభ్యులను పిలిపించి ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చాడు. ఆదివారం బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఖబరస్తాన్ స్థలం నుంచి రోడ్డు వేయొద్దు


మాట్లాడుతున్న మౌలానా ఎహసానుద్దీన్

రామగిరి(నల్లగొండ): తమకు సమాచారం లేకుండా ముస్లిం ఖబరస్తాన్‌కు కేటాయించిన వక్ఫ్ స్థలం నుంచి లతీఫ్ సాహెబ్ దర్గాకు రోడ్డు వేయవద్దని నల్లగొండ ముస్లిం మత పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివారం మునుగోడు రోడ్డులోని ఈద్గాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముస్లిం మత పెద్ద మౌలానా ఎహసానుద్దీన్ మాట్లాడారు. గుట్ట చుట్టూ ఉన్న 26 ఎకరాల వక్ఫ్ బోర్డు భూమిలో 12 ఎకరాలు ఖబరస్తాన్‌కు, 14 ఎకరాలు సంక్షేమ అభివృద్ధి పథకాలకు కేటాయించారని అన్నారు. ఖబరస్తాన్‌కు కేటాయించిన స్థలం నుంచి ఆర్అండ్‌బీ అధికారులు దర్గాకు రోడ్డు వేస్తున్నారని తెలిపారు. వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా ఆర్అండ్‌బీ అధికారులు ఏకపక్షంగా రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో హఫీజ్ ఖాన్, సమద్, రజయుద్దీన్, హసం, కలీం, నవాజ్, అక్తర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

'దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ'

నార్కట్‌పల్లి: విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ నిలిచిందని ఏబీవీపీ ఎంజీయూ అధ్యక్ష కార్యదర్శులు హనుమాన్, మోహన్ అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయిపల్లి వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సండే ఫర్ సొసైటీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ నెల 9న జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం చేశామని తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి, యూనివర్సిటీస్ కో కన్వీనర్ మానేష్, శంకర్, సూర్య, ప్రత్యూష, విజయ్, వెంకట్, గణేశ్, నరేందర్, నగేష్, సాయి, నరసింహ, మహేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

నార్కట్‌పల్లి: తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం చెర్వుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం -పుష్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి సన్మానించారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గడ్డం పశుపతి, వడ్డే భూపాల్ రెడ్డి, బండ సాగర్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, జెర్రిపోతుల భరత్, నేతగాని కృష్ణ, వరాల రమేష్, రేగట్టే నవీన్‌రెడ్డి, నర్సిరెడ్డి, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం నార్కట్‌పల్లి మండలంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయం, చెర్వుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయం, అమ్మనబోలు శంభులింగేశ్వర స్వామి ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు కృష్ణమాచారి భగవాన్ శర్మ, ఆయా ఆలయాల చైర్మన్లు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, దోసపాటి ప్రసాద్, పుల్లెంల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని రాంరెడ్డిపల్లి, మర్రిగూడ, శివన్నగూడ గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో తొలి ఏకాదశి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో గల రామలింగేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 50 రాగి, వేప, ఆయుర్వేద మొక్కలను నాటినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, ఈట నాగిరెడ్డి, చైర్మన్ గున్రెడ్డి రమ్య, ధర్మకర్తలు బోయపల్లి రాములు, జిల్లా నరసింహ, కురుపాటి వెంకటమ్మ, ముత్తయ్య, మాజీ చైర్మన్ గజ్జెల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో పూజారి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు, పుష్పార్చన, ఏకాదశి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ, కొత్త రాంమూర్తి, రెడ్డిపల్లి సైదులు, శోభ, సైదమ్మ, రూప, లక్ష్మి, పూలమ్మ, నాగమ్మ, ఓరగంటి రమేష్ ఉష పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి: ఎమ్మెల్యే వీరేశం దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు


పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


నల్లగొండ పట్టణంలోని రామాలయంలో పూజలు చేస్తున్న మహిళలు


కట్టంగూర్ : శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

విద్యతోనే సమాజంలో విలువ పెరుగుతుంది

● మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: ఎవరైతే ఉన్నత విద్యను అభ్యసిస్తారో వారికి సమాజంలో విలువ పెరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 186 మంది విద్యార్థులకు తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువాలు కప్పి సన్మానించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 330 ప్రభుత్వ పాఠశాలలు ఉంటే కేవలం 9వేల మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారన్నారు. అతి త్వరలో 43 పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్య 20 వేలకు పెంచుతామన్నారు. మునుగోడుకు మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మునుగోడులోని సర్వే నంబర్ 78లోని 20 ఎకరాల్లో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అందించే ప్రోత్సాహకం ప్రతియేటా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, నియోజకవర్గంలోని ఆరు మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రోత్సాహకం అందిస్తున్న రాజగోపాల్ రెడ్డి దంపతులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

మర్రిగూడ: దామెరభీమనపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు ఆదివారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. దామెరభీమనపల్లిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని, సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామం నుంచి సరంపేట, శివన్నగూడ రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, తానేదారుపల్లి రోడ్డును బీటీగా మార్చాలని, గ్రామంలో పూర్తిస్థాయి పంచాయతీ కార్యదర్శిని నియమించాలని, వీధిలైట్లు ఏర్పాటుచేయాలని కోరారు.

ఐఏఎస్ కావాలనేదే నా ఆకాంక్ష


గ్యార పూజిత

మర్రిగూడ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నియోజకవర్గస్థాయిలో మొదటి ర్యాంకు సాధించి మట్టిలో మాణిక్యాలు ఉంటాయని నిరూపించింది విద్యార్థిని గ్యార పూజిత. వివరాలు.. మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన గ్యార యాదమ్మ-మల్లేష్ దంపతులకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. మల్లేష్ 2016 సంవత్సరంలో అనారోగ్యంతో మృతిచెందారు. తల్లి యాదమ్మ రోజువారీ కూలి పనులు చేసుకుంటూ తన పిల్లలను చదివించుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. చిన్న కుమార్తె గ్యార పూజిత మునుగోడు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్‌లో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసించింది. 2024-25 విద్యా సంవత్సరం పదో తరగతి వార్షిక పరీక్షలో 573 మార్కులు సాధించి మునుగోడు నియోజకవర్గ ప్రథమ ర్యాంకర్‌గా నిలిచింది. ఆదివారం సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటి లక్ష్మి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతులమీదుగా బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ తన కుటుంబ పరిస్థితులు తన తల్లి కష్టం చూసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే దృఢ సంకల్పంతోనే విద్యలో రాణిస్తున్నానని, ఐఏఎస్ కావాలన్నదే తన ఆకాంక్షగా చెప్పుకొచ్చింది. తన ఉన్నత చదువులకు దాతలు సహకరిస్తే మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం పూజిత హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని సీవోఏలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తోంది.

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో ఆదివారం 42 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గతంలో సన్న బియ్యం పంపిణీలో భాగంగా భోజనం చేసిన పుష్ప ఇంట్లో మొదటగా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఇంటి మంజూరు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నకిరేకల్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 3500 ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. మరో 3500 ఇళ్లు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి, సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


నకిరేకల్: తాటికల్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

'ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలి'

గట్టుప్పల్ : వాస్తవాలు తెలుసుకోకుండా విచారణ పేరుతో బాలుడిపై చేయి చేసుకున్న గట్టుప్పల్ ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మర్రిగూడ మండలం నుంచి తేరేట్‌పల్లి గ్రామానికి తన స్నేహితుడిని కలిసేందుకు ఈ నెల 3వ తేదీన వచ్చిన బాలుడిని గ్రామస్తులు అనుమానాస్పదంగా పట్టుకుని స్టేషన్‌లో అప్పగించారన్నారని తెలిపారు. విచారించకుండానే తండ్రి ఎదుట బాలుడిని తీవ్రంగా కొట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి శంకర్ మాదిగ, జిల్లా తిరుమలేష్ మాదిగ, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొజ్జ దేవయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై ఎస్ఐ గుత్తా వెంకటరెడ్డి వివరణ కోరగా బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చానే తప్ప కొట్టలేదన్నారు.

నష్టపరిహారం ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : పానగల్ నుంచి ఎస్ఎల్‌బీసీ వరకు నిర్మిస్తున్న 565 బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోతున్న బాధితులకు బహిరంగ మార్కెట్‌కు మూడింతలు పెంచి నష్టపరిహారం ఇవ్వాలని బైపాస్ రోడ్డు బాధితుల పోరాట కమిటీ గౌరవ అధ్యక్షుడు సయ్యద్ హాశం, కన్వీనర్ పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలో జరిగిన 565 బైపాస్ రోడ్డు బాధితుల సమావేశంలో వారు మాట్లాడారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో సుమారు 3 వేల మంది వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఇళ్లు నష్టపోతున్నారని తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో గల ఓ కన్వెన్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, మల్లప్ప, గులాం నబీ మహ్మద్, జీవిత, పూర్వ విద్యార్థులు మాధవ చారి, బావనారుషి, ప్రభాకర్, ఆకుల సాయికుమార్, గిరి ప్రసాద్, కట్కూరి ఆంజనేయులు, గునుగంటి యాదయ్య, ఈద కృష్ణ, కొడిచెర్ల రవి, గుడ్డేటి యాదగిరి, సతీష్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి


నకిరేకల్ : జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఆదివారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాచర్ల సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నాయకులు చామల శ్రీనివాస్, బచ్చుపల్లి గంగాధర్‌రావు, గాజుల సుకన్య, గాదగోని కొండయ్య, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాసా కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ: పట్టణంలోని ఎన్జీ కాలేజీ కూడలిలో ఆదివారం జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ బి.శశికళ, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, చక్రహరి రామరాజు, ఏపీ ఖాన్, పెరిక కరంజయరాజు, ఏచూరి శైలజ, కత్తుల షణ్ముఖకుమార్, పెరిక ఉమామహేశ్వరరావు, కత్తుల జగన్‌కుమార్, దుబ్బ రూప, వంగూరి లక్ష్మయ్య, దుబ్బ అశోక్ సుందర్‌లు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది మధ్య విభేదాలు!

మునుగోడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కొంతకాలంగా అధికారులు, సిబ్బంది మధ్య విభేదాలు కొనసాగుతున్నారు. అభివృద్ధి పనులను వేగం చేయాలని ప్రభుత్వం వత్తిడి తీసుకొస్తుండడంతో ఆ పనులు చేసేందుకు ఇబ్బందికి గురవుతున్న కొందరు సిబ్బంది మండలస్థాయి అధికారికి ఎదురు సమాధానం చెప్పడం, నిర్ణీత సమయంలో విధులకు హాజరు కాకపోవడం, పనులు చేయకుండా కాలయాపన చేయడం కొనసాగుతోంది. దీంతో ఆ సిబ్బందికి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నోటీసులు జారీచేస్తున్నారు. అంతేకాకుండా సీనియర్ అసిస్టెంట్ డిప్యుటేషన్‌పై మరొక మండలానికి వెళ్లడంతో ఆ బాధ్యతలు కూడా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చేయాల్సి రావడంతో కార్యాలయంలో గందరగోళం నెలకొంది.

కార్యదర్శుల బదిలీ నుంచి మొదలు..

స్థానిక ఎమ్మెల్యే రెండు నెలల క్రితం పంచాయతీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అదే సమయంలో కార్యదర్శులను మూడు కేటగిరీలుగా విభజించి పనిచేసేవారిని ఏ కేటగిరి, యావరేజ్‌గా పనిచేసేవారిని బీ కేటగిరిగా అసలు పనిచేయనివారిని సీ కేటగిరిగా విభజించాలని ఎంపీడీఓను ఆదేశించారు. దీంతో ఎంపీడీఓ నలుగురు కార్యదర్శులను సీ కేటగిరిలో ఎంపిక చేసి మిగిలినవారిని ఏ, బీ కేటగిరీలుగా గుర్తించారు. దీంతో సీ కేటగిరిలోని నలుగురు కార్యదర్శులను జిల్లా ఉన్నతాధికారులు ఇతర మండలాలకు బదిలీ చేయడంతో కార్యాలయంలో తగువులు మొదలయ్యాయి. అప్పటి నుంచి నిత్యం తగువులు పడుతూ ఒక్కరిపై మరొకరు జిల్లా అధికారులకు, యూనియన్ నాయకులకు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపీడీఓ కార్యాలయంలో కొనసాగుతున్న తగువుకు తెరవేయాలని ప్రజలు కోరుతున్నారు.

హిందూ ముస్లింల స్నేహానికి ప్రతీక మొహర్రం

మునుగోడు: మొహర్రం పండుగ హిందూ ముస్లింల స్నేహానికి ప్రతీకగా నిలుస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కోతులారం గ్రామంలో నిర్వహించిన మొహర్రం వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పీర్లను భక్తులు ఎత్తుకుని డప్పుచప్పుళ్లతో ఊరేగించగా పలువురు భక్తులు కొబ్బరి కుడకలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు.

శాలిగౌరారం: మండలంలోని భైరవునిబండ గ్రామంలో పీర్ల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పీర్లకు పూజలు నిర్వహించి కానుకలు సమర్పించుకున్నారు.

పీర్లకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే

చండూరు : ఇడికూడ గ్రామంలో నిర్వహించిన పీర్ల పండుగలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సవారు ఎత్తుకుని, పీర్లకు దట్టి, శారలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, ఓంకారం, గిరిబాబు, శ్రీనివాసులు, చెన్నయ్య, వెంకన్న, సైదులు, జనార్దన్, శివనారి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: మండలంలోని చందుపట్ల గ్రామంలో ఆదివారం మొహర్రం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సవార్లలను వీధుల్లో ఊరేగించారు. వేడుకల్లో సలీం సలారుద్దీన్, రహీం, పుట్ట వెంకన్న, కొరిమి వెంకన్న, కాశయ్య, పుట్ట రవి, టంగుటూరి సైదులు, పుట్ట జానయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని పలు గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను నిర్వాహకులు డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగించారు. భక్తులు పీర్లకు కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు బండి హన్మంతు, ఎండీ.గౌస్, సయ్యద్, గ్రామస్తులు పాల్గొన్నారు.


చండూరు : దట్టీ కడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


నకిరేకల్ : చందుపట్లలో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు


మునుగోడు: కోతులారంలో పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్


నల్లగొండ పట్టణంలో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

శ్రీకృష్ణ ఆలయంలో గోరింటాకు వేడుక


గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మహిళలు

రామగిరి(నల్లగొండ): ఆషాఢ మాసం తొలి ఏకాదశి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయంలో ఆదివారం గోరింటాకు పండుగను మహిళలు జరుపుకున్నారు. పట్టణ నలుమూలల నుంచి వందలాది మంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి ముందుగా గోరింటాకు సమర్పించారు. అనంతరం గోరింటాకు తమ చేతులకు అందంగా అలంకరించుకున్నారు. కార్యక్రమంలో మారెడ్డి నిర్మల, కేసాని కవిత, కె.అహల్య, కట్ట రజిత, ధరక్ సువర్ణ, లక్ష్మి, రాణి, సంధ్య, వాణి, గోపమ్మ, నర్మద, ధరక్ సువర్ణ, కట్ట రజిత తదితరులు పాల్గొన్నారు

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి


చిట్యాల: పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు


కట్టంగూర్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

చిట్యాల: మండలంలోని వనిపాకల గ్రామంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఆదివారం బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, ఉపాధ్యక్షుడు గుంటోజు నాగాచారి, శివకోటి ప్రవీణ్, మోర ధనుంజయ, పీక మహేష్, పీక నరేష్, యాదయ్య, అశోక్‌గౌడ్, లింగయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతిని కట్టంగూర్‌లో బీజేపీ నాయకులు నిర్వహించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు నీలం నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. పబ్బు వెంకటేశ్వర్లు, గున్నాల నాగరాజు, ఓరుగంటి హరిబాబు, వెంకట్‌రెడ్డి, వినోద్, చిరంజీవి, రాజు, సతీష్, శంకర్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం

నకిరేకల్: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ఆదివారం నకిరేకల్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు అవగాహన కోసం ప్రతి వారాంతపు సంతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సద్దాం హుస్సేన్, శివరాం పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్: ఈ నెల 9న దేశ వ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మె, ఆటో బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో ఆటో సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కలగోని యాదయ్య, సీఐటీయూ అధ్యక్షుడు ధరావత్ హనుమంతు నాయక్, అవుట రవీందర్, నఫీజ్, కేశవులు, బాబా, శంకర్, మహమూద్, గోరే, ఇబ్రహీం, సైదులు, రాములు, శంకర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్: మండలంలోని బచ్చన్నగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆదివారం మృతుడి భార్య అలివేలుకు గ్రామస్తులు రూ. 80 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీలో ఈ నెల 16న జరిగే కృష్ణాష్టమి వేడుకల పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జనిగల రాములు, కోశాధికారి కర్నె వరప్రసాద్, మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, కేసాని రఘురాంరెడ్డి, గుండ్ల కోటయ్య, అంజయ్యగౌడ్, డాక్టర్ పి.కొండల్‌రెడ్డి, కేసాని కవిత, కట్ట రజిత, మారెడ్డి నిర్మల, ధరణ్ సువర్ణ, లక్ష్మి, అహల్య, రాణి తదితరులు పాల్గొన్నారు.